www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం
10-05-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 128

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## ఎన్నో ఏళ్ల నాటి సీసీ రోడ్డుకు ఎప్పుడు మోక్షం?

- ఐదు వార్డులను కలిపే ప్రధాన రహదారి దుస్థితి
- గుంతలతో ప్రజలకు నిత్య ఇబ్బందులు
- మున్సిపాలిటీ పాలకవర్గం స్పందిస్తే నూతన రోడ్డు ఏర్పాటు

4







- కేంద్రాల్లోనే మూలుగుతున్న ధాన్యం కుప్పలు
- అక్రమ మిల్లర్లకు అండగా నిలుస్తున్న వైనం
- పక్క రాష్ట్రాలకు ధాన్యం అక్రమ తరలింపులో వారిదే కీలక పాత్ర
- అక్రమార్కులకు అండగా ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు
- సొంత వాహనాల్లో తరలిస్తే ఇచ్చే కిరాయిని సైతం మింగేస్తున్న క్లస్టర్లు
- సివిల్ సప్లై అధికారుల మౌనం..
- కలెక్టర్ దృష్టి సారించాలంటున్న రైతులు
- అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్

# క్లస్టర్ల కనుసన్నల్లో ధాన్యం కొనుగోళ్లు!

## వాహనాలు లేక రైతుల విలవిల

మెదక్ ప్రతినిధి, మే 9(సిరి న్యూస్): మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రహసనంగా మారింది. అహోరాత్రులు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు క్లస్టర్ల రూపంలో పెద్ద ఆటంకం ఎదురవుతోంది. సరిపడా వాహనాలు ఏర్పాటు చేయడంలో క్లస్టర్లు (ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు) పూర్తి జాప్యం చేస్తుండటంతో, ధాన్యం తరలింపు నిలిచిపోయి అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

4



## కలెక్టర్ లీవ్ పెడితే.. ఇంచార్జీ ఎవరికిచ్చారు

- “ఏసీ రూముల్లో కూర్చుంటే రైతుల కష్టాలు కనిపించవు”
- “కలెక్టర్ ఫోన్ ఎత్తడం లేదుపనిచేయలేకపోతే వెళ్లిపోండి”
- “రైతు పెట్రోల్ బాటిల్‌తో రావడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం”
- “చివరి గింజ వరకు కొనుగోలు జరగాలి.. లేదంటే సహించం”
- హమాలీల కొరత, ట్రాన్స్‌పోర్ట్ జాప్యంపై నిలదీత
- ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు..ప్రజల తరపన ప్రశ్నిస్తున్నాం”
- “ఫీల్డ్‌లో ఉండండి.. ఏసీలో ఉంటే రైతుల కష్టాలు తీరవు”
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఫైర్

3

## అమ్మచేతి ముద్దలోనే అసలైన ఆనందం

### ఎంత పెద్ద స్థాయికి వెళ్లినా అమ్మ ప్రేమ ముందు మనం చిన్నపిల్లలమే



- తల్లి ఆశీస్సులు ఉంటే ఏ కష్టం అయినా దాటేయొచ్చు
- జీవితానికి క్రమశిక్షణ, విలువలు నేర్పింది మా అమ్మే
- పోలీస్ విధుల్లో ఒత్తిడులు ఎదురైనా అమ్మ మాటలే నాకు ధైర్యం
- తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత
- జిల్లా ప్రజలకు మాతృదినోత్సవం శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

2

మెదక్ ప్రతినిధి, మే09(సిరి న్యూస్) తల్లి ప్రేమ, త్యాగం, ఆప్యాయత గురించి మాట్లాడిన ఆయన మాటలు ప్రతి ఒక్కరి హృదయాలను తాకేలా ఉన్నాయి. “ఎంత పెద్ద స్థాయికి వెళ్లినా అమ్మ ప్రేమ ముందు మాత్రం మనం చిన్నపిల్లలమే. అమ్మ పలికే ఒక్క మాట జీవితానికి ధైర్యం ఇస్తుంది. తల్లి ఆశీస్సులు ఉంటే జీవితంలో ఎలాంటి కష్టాన్నైనా ధైర్యంగా ఎదుర్కొని దాటేయొచ్చు” అంటూ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు.





# అమ్మ చేతి ముద్దలోనే అసలైన ఆనందం

- ఎంత పెద్ద స్థాయికి వెళ్లినా అమ్మ ప్రేమ ముందు మనం చిన్నపిల్లలమే
- తల్లి ఆశీస్సులు ఉంటే ఏ కష్టం అయినా దాటేయొచ్చు
- జీవితానికి క్రమశిక్షణ, విలువలు నేర్పింది మా అమ్మే
- పోలీస్ విధుల్లో ఒత్తిడులు ఎదురైనా అమ్మ మాటలే నాకు ధైర్యం
- తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత
- జిల్లా ప్రజలకు మాతృదినోత్సవం శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ ప్రతినిధి, మే09(సిరి న్యూస్) తల్లి ప్రేమ, త్యాగం, ఆప్యాయత గురించి మాట్లాడిన ఆయన మాటలు ప్రతి ఒక్కరి హృదయాలను తాకేలా ఉన్నాయి. "ఎంత పెద్ద స్థాయికి వెళ్లినా అమ్మ ప్రేమ ముందు మాత్రం మనం చిన్నపిల్లలమే. అమ్మ పలికే ఒక్క మాట జీవితానికి ధైర్యం ఇస్తుంది. తల్లి ఆశీస్సులు ఉంటే జీవితంలో ఎలాంటి కష్టాన్నైనా ధైర్యంగా ఎదుర్కొని దాటేయొచ్చు" అంటూ ఎస్పీ డి .వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తనను, తన తమ్ముడు, చెల్లిని తల్లి ఎంతో ప్రేమగా పెంచిందని ఆయన తెలిపారు. "మా భవిష్యత్తు బాగుండాలని అమ్మ ఎన్నో కష్టాలు పడింది. మేము బాగా చదువుకోవాలని రాత్రిళ్లు నిద్రపోకుండా మా దగ్గరే కూర్చుని చదువు చెప్పేది. అనారోగ్యంగా ఉంటే రాత్రంతా మేల్కొని చూసుకునేది. మా సంతోషమే తన ఆనందంగా భావించేది" అని భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. తన తమ్ముడు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడినా, తల్లి ప్రేమ మాత్రం ఇప్పటికీ అందరిపైనా ఒకేలా ఉంటుందని చెప్పారు. "ఇప్పటికీ ఫోన్ చేసి 'భోజనం చేశావా... ఆరోగ్యం జాగ్రత్త' అని అడిగేది అమ్మే. ఎంత బిజీగా ఉన్నా అమ్మతో మాట్లాడితే మనసుకు ఓ ప్రశాంతత వస్తుంది. జీవితంలో ఎన్నో ఒత్తిడులు ఎదురైనా అమ్మ మాటలు వినగానే కొత్త ఉత్సాహం వస్తుంది" అని తెలిపారు.


పోలీస్ శాఖలో విధులు నిర్వహించడం ఎంతటి సవాళ్లతో కూడుకున్నదో ప్రతి ఒక్కరికీ తెలిసిందేనని, అలాంటి సమయంలో తల్లి ఇచ్చే ధైర్యం, ఆశీర్వాదం తనకు మానసిక బలాన్ని ఇస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. "పోలీస్ విధుల్లో ఎన్నో ఒత్తిడులు, క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అమ్మ ధైర్యం చెప్పే మాటలు నన్ను ముందుకు నడిపిస్తాయి. జీవితంలో ఎన్నో విజయాలు సాధించినా అమ్మ చేతితో పెట్టిన ముద్దలో ఉండే ఆనందం వేరు" అని అన్నారు."జీవితంలో నాకు క్రమశిక్షణ, విలువలు, సేవాభావం నేర్పింది మా అమ్మే. ఆమె చూపిన మార్గదర్శకత్వమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది" అని పేర్కొన్న ఎస్పీ, తన తండ్రి స్వర్గీయ కొండల్ రావు గ ఆశయాలు, తల్లి సునంద ప్రేమాభిమానాలు తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని చెప్పారు. తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆధునిక జీవితంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతిరోజూ కొంత సమయం తల్లిదండ్రులతో గడపాలని జిల్లా ప్రజలకు సూచించారు. "తల్లిదండ్రుల ప్రేమ, ఆశీస్సులు మన జీవితానికి గొప్ప బలం. వారిని గౌరవించడం, వారి ఆరోగ్యం, ఆనందం గురించి పట్టించుకోవడం ప్రతి సంతానం బాధ్యత" అని అన్నారు.సమాజంలో ఎంతో మంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత శిఖరాలకు చేర్చే ప్రతి తల్లి సమాజానికి ఆదర్శమని కొనియాడారు. తల్లి ప్రేమకు ప్రపంచంలో ఎలాంటి ప్రతిఫలం ఉండదని, ప్రతి రోజు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసే రోజుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. మాతృదినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, "తల్లి ప్రేమను గౌరవించండి... తల్లిదండ్రులతో సమయం గడపండి... వారి ఆశీస్సులతో జీవితాన్ని ఆనందంగా ముందుకు నడిపించండి" అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆకాంక్షించారు.



# 47వ అంతస్తు నుంచి జారి కార్మికుడి దుర్మరణం!

- మై హోమ్ నిర్మాణ పనుల్లో విషాదం
- ఆందోళనకు దిగిన కార్మికులు

**రాంచంద్రాపురం, మే 9(సిరిన్యూస్):** నిర్మాణంలో ఉన్న 47వ బహుళ అంతస్తు పైనుండి ఓ కార్మికుడు జారిపడి మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం తెల్లాపూర్‌లోని మై హోం నిర్మాణ సంస్థ చేపడుతున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణ పనుల్లో బీహార్ రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ (28) అనే కార్మికుడు 47వ అంతస్తు నుంచి జారిపడి దుర్మరణం చెందాడు. సంజీవ్ కుమార్ తన సహచరుడు రమేష్‌పాస్వాన్‌తో కలిసి 47వ అంతస్తులో విద్యుత్ కేబుళ్ళను సరిచేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఇద్దరూ జారిపడ్డారు. అయితే రమేష్ కిందపడుతూ ఓ స్లాబ్‌ను పట్టుకొని ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. సంజీవ్ కుమార్ మాత్రం కిందకు పడిపోతూ 11వ అంతస్తు వద్ద కేబుల్ వెళ్లే సొరంగంలో చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు 14 రోజుల క్రితమే బీహార్ నుంచి ఉపాధి కోసం తెల్లాపూర్‌కు వచ్చినట్లు తెలిసింది. ఘటన విషయం తెలిసిన వెంటనే బీహార్‌కు చెందిన కార్మికులు శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. నిర్మాణ ప్రాంతంలోని రేకులను ధ్వంసం చేసి రోడ్డుపై పడవేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న కొల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నిరసనకారులను అక్కడి నుంచి పంపించి వేసి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# కలెక్టర్ లీవ్ పెడితే ఇంచార్జీ ఎవరికిచ్చారు

- “ఏసీ రూముల్లో కూర్చుంటే రైతుల కష్టాలు కనిపించవు”
- “కలెక్టర్ ఫోన్ ఎత్తడం లేదు... పనిచేయలేకపోతే వెళ్లిపోండి”
- “రైతు పెట్రోల్ బాటిల్‌తో రావడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం”
- “చివరి గింజ వరకు కొనుగోలు జరగాలి... లేదంటే సహించం”
- హమాలీల కొరత, ట్రాన్స్‌పోర్ట్ జాప్యంపై నిలదీత
- ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు.. ప్రజల తరపన ప్రశ్నిస్తున్నాం”
- “ఫీల్డ్‌లో ఉండండి.. ఏసీలో ఉంటే రైతుల కష్టాలు తీరవు”
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఫైర్



**మెదక్ ప్రతినిధి, మే09(సిరి న్యూస్)**
కలెక్టర్ లీవ్ పెడితే ఇంచార్జీ ఎవరికిచ్చారు. రైతులు ధాన్యం కొనాలని రోడ్లు ఎక్కుతున్నారు.వారి బాధ ఎవరికి చెప్పుకోవాలి.కథలు చెప్పొద్దు.. రైతుల కష్టాలు తీర్చండి అంటూ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఫైర్ అయ్యారు. శనివారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశం ఉద్రిక్త వాతావరణంలో సాగింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా తప్పుబట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, సమావేశంలోనే అధికారులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, రైస్ మిల్లుల వద్ద నిలిచి పోయిన వాహనాలు, హమాలీల కొరత, ట్రాన్స్‌పోర్ట్ సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ “రైతులు రోడ్ల మీదకు వస్తుంటే అధికారులు మాత్రం ఏసీ గదుల్లో కూర్చొని సమీక్షలు చేస్తారా?” అంటూ మండిపడ్డారు.సమావేశం ప్రారంభం నుంచే ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “రైతులకు ఇబ్బందులు లేవని అధికారులు చెబుతున్నారు. అయితే రైతులు ఎందుకు ధర్నాలు చేస్తున్నారు? ఎందుకు రోడ్డెక్కుతు న్నారు?” అని ప్రశ్నించారు.నాలుగు రోజులుగా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు ఇబ్బందులు పడు తున్నారని, రైతుల ఆవేదనను అధికారులు పట్టించుకో వడం లేదని విమర్శించారు. రైస్ మిల్లుల్లో ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యమవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ “మిల్ పాయింట్ల వద్ద గంటల కొద్దీ ట్రాక్టర్లు, లారీలు నిలిపేస్తున్నారు. రైతులు ఎండలో పడిగాపులు కాస్తున్నారు. ఇది ప్రభుత్వాన్ని చెడ్డపేరు తెచ్చే పని” అన్నారు. హమాలీల కొరత కారణంగా అన్‌లోడింగ్ నెమ్మదిగా జరుగుతోందని అధికారులు చెప్పగా, “అది మీ బాధ్యత కాదా? ముందే ఏర్పాట్లు ఎందుకు చేయలేదు?” అంటూ నిలదీశారు.సమావేశంలో కలెక్టర్ గైర్హాజరు అంశం కూడా తీవ్ర చర్చకు దారితీసింది. “కలెక్టర్ సెలవులో ఉంటే ఇంచార్జీ కలెక్టర్‌ను ఎందుకు నియమించలేదు? ప్రజల సమస్యలు చూసే వ్యవస్థ లేకుండా జిల్లా ఎలా నడుస్తుంది?” అని ప్రశ్నించారు. “కలెక్టర్ ఫోన్ ఎత్తడం లేదు. ప్రజల సమస్యలు వినడానికి కూడా సమయం లేకుంటే ఆ పదవిలో ఎందుకు ఉండాలి?” అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓ రైతు పెట్రోల్ బాటిల్‌తో కార్యాలయానికి వచ్చిన ఘటనను ప్రస్తావిస్తూ ఎమ్మెల్యే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. “రైతు పెట్రోల్ బాటిల్ తీసుకుని రావడం చిన్న విషయం కాదు. రైతు ఎంత మానసిక ఒత్తిడిలో ఉన్నాడో అర్థం చేసుకోండి. రైతుకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు?” అని అధికారులను ప్రశ్నించారు. సమావేశ మందిరంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం రైతు పక్షపాతి అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, “మా సీఎం రైతుల కోసం 24 గంటలు పనిచేస్తున్నారు. మంత్రులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నారు.

అయినా గ్రౌండ్ లెవెల్‌లో సమస్యలు ఎందుకు తగ్గడం లేదు?” అంటూ ప్రశ్నించారు. “మంత్రి గారి ఇన్‌స్ట్రక్షన్స్ ఎందుకు అమలు కావడం లేదు? ప్రభుత్వం చెప్పేది ఒకటి... ఫీల్డ్‌లో జరుగుతున్నది ఇంకొకటి” అని వ్యాఖ్యానించారు. “మీరు చేసే డ్యూటీ మీరు చేయాలి... కలెక్టర్ చేసే పని కలెక్టర్ చేయాలి అంటూ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. “మాకు రైతులే ముఖ్యం. ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. అందుకే ప్రజల తరపున ముక్కుసూటిగా మాట్లాడు తున్నాం” అని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించిన ఎమ్మెల్యే, “చివరి గింజ వరకు కొనుగోలు జరగాలి. ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదు. మిల్ పాయింట్ల వద్ద 10 గంటల్లో ధాన్యం ఖాళీ కావాలి” అని ఆదేశించారు. “మాకే ఇలా వ్యవహరిస్తే సాధారణ రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి” అంటూ అధికారులను ప్రశ్నించారు. ఏసీ గదుల్లో కూర్చొని నివేదికలు చెప్పడం కాకుండా గ్రామాలకు వెళ్లి రైతుల పరిస్థితి తెలుసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. “ఫీల్డ్ మీద ఉండండి... రైతులతో మాట్లాడండి... సమస్యలు అక్కడే పరిష్కరించండి. రైతు రోడ్డెక్కే పరిస్థితి రావద్దు” అన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్పందిస్తూ, రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌కు సమయం పడుతోందని, ట్రాన్స్‌పోర్ట్ సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు.మరో నాలుగు నుంచి ఐదు రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం అవుతుందని హామీ ఇచ్చారు. అయితే ఎమ్మెల్యే మాత్రం “నాకు కథలు చెప్పొద్దు... రైతులకు న్యాయం జరగాలి” అంటూ తేల్చిచెప్పారు.ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ సివిల్ సప్లై డిఎం జగదీశ్, వ్యవసాయ, డిఆర్డిఏ, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు



## మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య జన్మదిన వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**రామాయంపేట, మే 8 ( సిరి న్యూస్)**
రామాయంపేట్ మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా జన్మదిన వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక శారద ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా సాగాయి. ఎమ్మెల్యే రోహిత్ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య నాగరాజు గుప్తాకు పాలక వర్గ సభ్యులు, అభిమానులు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఆమె ప్రజాసేవా కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.





## కలెక్టర్ ఆదేశాల మేరకు

**తూప్రాన్ మే 9 సిరి న్యూస్** తూప్రాన్ మండల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఐకెపి సెంటర్లు రైస్ మిల్లులు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తనిఖీ నిర్వహించి యావాపూర్ గ్రామంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో పాల్గొని రైస్ మిల్లుల యజమానులతో మాట్లాడి రైస్ మిల్ కు వచ్చిన ధాన్యాన్ని త్వరగా లారీల నుండి ఖాళీ చేయించాలని ఆదేశించారు. అలాగే ఐకెపి పిఎసిఎస్ సెంటర్లలో రైతులతోని మాట్లాడి వర్షాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు తెలియజేశారు ప్రతి రైతు నుండి ధాన్యం కొనుగోలు చేస్తాము అని తెలిపారు ఆలస్యమైన ఎవరు కూడా అధైర్య పడొద్దు అని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు



# ఎన్నో ఏళ్ల నాటి సీసీ రోడ్డుకు ఎప్పుడు మోక్షం?

- ఐదు వార్డులను కలిపే ప్రధాన రహదారి దుస్థితి
- గుంతలతో ప్రజలకు నిత్య ఇబ్బందులు
- మున్సిపాలిటీ పాలకవర్గం స్పందిస్తే నూతన రోడ్డు ఏర్పాటు





**గుమ్మడిదల, మే 9 (సిరి న్యూస్):** పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో ఐదు వార్డులను కలుపుతూ గ్రామ ప్రజలకు ప్రధాన రాకపోకల మార్గంగా ఉపయోగపడుతున్న సిమెంట్ రోడ్ ప్రస్తుతం అధ్వాన్న స్థితికి చేరుకొని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రహదారి కాలక్రమేణా దెబ్బతిని అడుగడుగునా గుంతలమయంగా మారింది. వర్షాకాలంలో అయితే రోడ్డు మొత్తం నీటితో నిండిపోవడంతో ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ పరిపాలనలో ఉన్న సమయంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలోని వివేకానంద విగ్రహం నుంచి గ్రామ చివరన ఉన్న ఏకలవ్య విగ్రహం వరకు ఐదు వార్డులను కలుపుతూ ఈ సీసీ రోడ్డును నిర్మించారు. అప్పట్లో గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిన ఈ రహదారికి అనంతరం సరైన మరమ్మతులు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజి నుండి ఏకలవ్య విగ్రహం వరకు గ్రామంలో ని వ్యవసాయదారులకు ఎంతో ఉపయోగకరమైన ఈ రోడ్డు సైతం మరమ్మత్తులకు నోచుకోలేదని చెప్పవచ్చు స్థానిక కౌన్సిలర్లు దృష్టి సారించి నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లయితే వ్యవసాయ పనిముట్లు తీసుకపోయే వ్యవసాయదారులకు, పశువుల కాపరులకు, గొర్రె కాపరులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు

### మరమ్మత్తుల పేరుతో సిసి రోడ్డు త్రవ్వకాలు

కాలక్రమేణా నల్లా లైన్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, పైప్‌లైన్ మరమ్మతులు వంటి వివిధ అభివృద్ధి పనుల పేరుతో రహదారిని అనేక ప్రాంతాల్లో తవ్వడం జరిగింది. పనులు పూర్తయిన తర్వాత కొన్ని చోట్ల మాత్రమే తాత్కాలికంగా సిమెంట్ వేసి వదిలేయడం, మరికొన్ని చోట్ల రహదారి దారుణంగా మారింది. దీంతో రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. ఈ రహదారి గ్రామంలోని పలు వార్డులను కలుపు తూ ఉండటంతో పాటు ప్రజల నిత్యజీవితానికి ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది. వివాహాలు, శుభకార్యాలు, ఊరేగింపులు, అత్యవసర సేవలు, విద్యార్థుల రాకపోకలు అన్నీ ఈ రహదారిపైనే ఆధారపడి ఉంటాయని స్థానికులు పేర్కొంటున్నారు. మంచి విషయాలకు గానీ, చెడు సందర్భాలకు గానీ గ్రామ ప్రజలు ప్రధానంగా వినియోగించే మార్గం ఇదేనని చెబుతున్నారు.





### నూతన సిసి రోడ్ నిర్మాణం చేపట్టండి

ప్రస్తుతం వివేకానంద విగ్రహం నుంచి కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా ఏకలవ్య విగ్రహం వరకు, అలాగే టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ భవనం నుంచి 11, 12 13 వార్డులను కలుపుతూ ఏకలవ్య విగ్రహం వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కొత్త రోడ్డు నిర్మాణం జరిగితే ఐదు వార్డుల ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కలుగుతాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి సంబంధిత వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ పాలకవర్గంలో చర్చించి నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గానికి ప్రాధా న్యత ఇచ్చి నిధులు కేటాయించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని. ప్రజా అవసరాలను దృ ష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

---

# క్లస్టర్ల కనుసన్నల్లో ధాన్యం కొనుగోళ్లు!

- వాహనాలు లేక రైతుల విలవిల
- కేంద్రాల్లోనే మూలుగుతున్న ధాన్యం కుప్పలు
- అక్రమ మిల్లర్లకు అండగా నిలుస్తున్న వైనం
- పక్క రాష్ట్రాలకు ధాన్యం అక్రమ తరలింపులో వారిదే కీలక పాత్ర
- అక్రమార్కులకు అండగా ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు
- సొంత వాహనాల్లో తరలిస్తే ఇచ్చే కిరాయిని సైతం మింగేస్తున్న క్లస్టర్లు
- సివిల్ సప్లై అధికారుల మౌనం..
- కలెక్టర్ దృష్టి సారించాలంటున్న రైతులు
- అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్








**మెదక్ ప్రతినిధి, మే 9(సిరి న్యూస్):** మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రహసనంగా మారింది. అహోరాత్రులు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు క్లస్టర్ల రూపంలో పెద్ద ఆటంకం ఎదురవుతోంది. సరిపడా వాహనాలు ఏర్పాటు చేయడంలో క్లస్టర్లు (ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు) పూర్తి జాప్యం చేస్తుండటంతో, ధాన్యం తరలింపు నిలిచిపోయి అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### అక్రమ తరలింపులకు అండగా క్లస్టర్లు

జిల్లాలో గత కొన్నేళ్లుగా కొంతమంది మిల్లర్లు ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా పక్క రాష్ట్రాలకు అమ్ము కుంటూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలం గా వినిపిస్తున్నాయి. రైతుల నుండి సేకరించిన ధాన్యా న్ని అకోలా హైవే మీదుగా కర్ణాటక, మహారాష్ట్ర, గుజ రాత్ వంటి రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ అక్రమ రవాణాలో ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులైన క్లస్టర్లే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలుస్తోంది. ఏ కొనుగోలు కేం ద్రం నుండి ఏ మిల్లుకు ధాన్యం తరలించాలి? ఎవరికి పంపాలి? అనే తుది నిర్ణయం పూర్తిగా క్లస్టర్ల ఇష్టానుసారంగానే సాగుతోంది. ట్రాక్ షీట్‌లపై వివరాలను సైతం వీరే మేనేజ్ చేస్తూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు.

### క్లస్టర్ల కనుసన్నల్లోనే..

ధాన్యం మిల్లింగ్ విషయంలో ఇప్పటికే జిల్లాలోని పలువురు మిల్లర్లు ప్రభుత్వానికి దాదాపు 200 కోట్ల రూపాయల వరకు బకాయి పడ్డారు. ఇంత భారీ స్థాయిలో బకాయిలు ఉన్నప్పటికీ, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి నుండి మిల్లర్ వరకు ధాన్యం చేరే తతంగం మొత్తం క్లస్టర్ల కనుసన్నల్లోనే జరుగుతుండటం గమనార్హం. అక్రమ మిల్లర్లకు సద్దులు కట్టి, ప్రజల సొమ్మును అడ్డదారిలో అమ్ముకొనే వారికి క్లస్టర్లు రక్షణగా నిలుస్తున్నారు. ఈ వ్యవహారం మొత్తం సివిల్ సప్లై అధికారులకు తెలిసినప్పటికీ, వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### సొంత వాహనాలు తెచ్చుకున్నా దోపిడీయే..

ప్రభుత్వ వాహనాలు రాకపోవడంతో విసుగు చెందిన రైతులు తమ సొంత వాహనాల్లో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం, అలా తరలించిన రైతులకు క్లస్టర్లు కిలోమీటర్ లెక్కన కిరాయి చెల్లించాల్సి ఉంటుంది. కానీ, క్లస్టర్లు ఆ కిరాయి డబ్బులను కూడా రైతులకు ఇవ్వకుండా మింగేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అద్దె వాహనాలకు కూడా సకాలంలో కిరాయిలు చెల్లించకుండా, అడ్డదారిలో సంపాదనకు క్లస్టర్లు మరిగారని విమర్శలు వస్తున్నాయి.

### కలెక్టర్ దృష్టి పెట్టాల్సిందే...

క్లస్టర్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు వల్ల ఉన్నత అధికారులు సైతం బద్నాం అవుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు తెలియని కారణంగా ప్రజల్లో జిల్లా యంత్రాంగంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగి, ఈ అక్రమ క్లస్టర్లు, మిల్లర్ల బాగోతంపై విచారణ జరిపించాలని జిల్లా వాసులు కోరుతున్నారు. బాధ్యులపై ఉక్కుపాదం మోపితేనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని మరియు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా





- **రూ. 3.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**
- **చివరి గింజ కూడా కొంటాం.**
- **రైతులు దళారులను ఆశ్రయించవద్దు.**
- **లారీలు,హమాలీల కొరత లేకుండా చర్యలు.**
- **మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**


**రామాయంపేట, మే 8 (సిరి న్యూస్)** రానున్న రోజుల్లో రామాయంపేట మున్సిపాలిటీ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైన0పల్లి రోహిత్ రావు తెలిపారు. శనివారం రామాయంపేట పట్టణం మరియు పరిసర గ్రామాల్లో విస్తృత పర్యటన నిర్వహిస్తూ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు, అలాగే కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు నిర్వహించారు. మొత్తం రూ.3.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, మురుగు కాలువల నిర్మాణం వంటి పలు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి. రామాయంపేట పట్టణంలోని వివిధ వార్డులు మరియు ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్ లు దేవుని రంజిత్, పుట్టి సందీప్, శంకర్ గౌడ్, డాకి శ్యామల స్వామి, బైరం స్వప్న కుమార్, చౌదరి చరిత, కో ఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, చింతల రాధా భవాని యాదగిరి, మహమ్మద్ గౌస్, మహంకాళి బోర్డ్ సభ్యులు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోచమ్మ గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, విప్లవ కుమార్, ఎనిశెట్టి అశోక్ గుప్తా, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

- **రెడ్ హ్యాండ్ గా దొరికిపోయిన ప్రగతి ధర్మారం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్**
- **తొమ్మిది మందిపై కేసు నమోదు**
- **రూ. 5 వేల నగదు.. బైకులు స్వాధీనం**

**రామాయంపేట, మే 9( సిరి న్యూస్):** రామాయంపేట పట్టణానికి సమీపంలో ఉన్న ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న వ్యక్తులను పోలీసులు రెడ్ హ్యాండ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసిన వారిలో రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామ సర్పంచ్ బండారి శ్రీనివాస్ గౌడ్ కూడా ఉన్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. అయితే ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన ఒక ప్రజా ప్రతినిధి పేకాట ఆడుతూ పోలీసులకు దొరికిపోవడం రామాయంపేట మండలంలో చర్చనీయాంశమైంది. ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పక్కాగా దాడి జరిపారు. ఈ దాడిలో ఐదుగురు దొరకగా, మరో నలుగురు పరారయ్యారు, పరారైన వారిలో ప్రగతి ధర్మారం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేశామని, ఐదు వేల పైచిలుకు నగదు, మరో ఐదు బైకులను సీజ్ చేశామని ఆయన తెలిపారు. దొరికిపోయిన పేకాటరాయుళ్లకు నోటీసులు జారీ చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.





## గ్రామాల అభివృద్ధికి కృషి

### పంచాయతీ భవనాలు ప్రారంభం.. సుతార్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

రామాయంపేట, మే 8 (సిరి న్యూస్) సుతార్ పల్లి, శివాయపల్లి గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం నాడు రామాయంపేట మండలంలోని సుతార్ పల్లి, శివాయిపల్లి గ్రామాల్లో 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు, అందులో భాగంగానే తాను కూడా తన నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని చెప్పారు. సుతార్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, బైరం స్వప్న, శివాయపల్లి, సుతార్ పల్లి గ్రామాల సర్పంచులు మమత రవీందర్, సునీల్, మున్సిపల్ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు గుప్తా, దేవుని రంజిత్, పుట్టి సందీప్, కో ఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, మహమ్మద్ గౌస్, చింతల రాధా భవాని,రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, వెంకటాపురం సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి,ఎమ్మెల్యే పిఎస్ రంగ రాజాకిషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల యాదగిరి, రమేష్ రెడ్డి, ప్రకాష్, విప్లవ్ కుమార్, మాజీ సర్పంచ్ శివప్రసాద్, బైరం కుమార్, ధర్మారం సిద్దరాంరెడ్డితో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.